# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 26 నవంబరు, 2024 | పేజీలు : 07


## ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి కూడా జిల్లాకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి ప్రజావాణి వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి అందచేసిన దరఖాస్తుదారునికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖితపూర్వకంగా సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని దరఖాస్తులు పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 54 మంది దరఖాస్తులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథకాలు సమర్ధవంతంగా అమలు



**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** వరంగల్ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సంక్షేమ, అభివృద్ధి పథకాలు సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. వివిధ పథకాల అధ్యయనంతో పాటు చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక ప్రాశస్త్యం కలిగిన వరంగల్ నగరం, నర్సంపేట ఇకో టూరిజం సందర్శించాలని కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్ అధికారులకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్ కు చెందిన 8 మంది డి స్థాయి అధికారుల బృందం శిక్షణ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలో ప్రజల సామాజిక, ఆర్థిక అంశాల అధ్యయన నిమిత్తం జిల్లాకు రాగా, సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ వారితో ముఖాముఖి మాట్లాడారు. వరంగల్ జిల్లాలో వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి సంస్థ, మహిళ శిశు సంక్షేమం, మిషన్ భగీరథ తదితర శాఖలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఆయా శాఖల అధికారులు వివరించారు. డిసెంబర్ 3వ తేదీ వరకు జిల్లాలో పర్యటన... కేంద్ర ప్రభుత్వ డి లెవల్ అధికారుల బృందం నవంబర్ 24 నుండి డిసెంబర్ 6వ తేదీ వరకు హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ నిమిత్తం రాగా, వరంగల్ జిల్లా లో ప్రజల జీవన పరిస్థితుల అధ్యయనం నిమిత్తం ఈనెల 25 నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు జిల్లాలోని ఎంపిక చేసిన గ్రామాలలో పర్యటించనున్నారు. నర్సంపేట, వర్ధన్నపేట మండలాల్లోని లక్నేపల్లి, మాగ్దూమ్పూర్, గ్రామాల్లో, మ్యూనిసిపాలిటీలలో పర్యటించి అక్కడి ప్రజల జీవన పరిస్థితులు, సామాజిక, ఆర్థిక అంశాలపై అధ్యయనంతో పాటు అక్కడే బస చేయనున్నారు. కాగా ఈ బృందానికి నోడల్ అధికారిగా డిఆర్డిఓ కౌసల్యాదేవి వ్యవహరించనున్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, మిషన్ భగీరథ ఈఈ వెంకటరమణ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా శిక్షణ కేంద్రం ప్రాంతీయ మేనేజర్ కుమారస్వామి తదితరులు హాజరయ్యారు.

## గాగిల్లాపూర్‌లో కొండ చిలువ కలకలం

### చివరికి గ్రామస్తుల చేతిలో హతం



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామంలోని ఎస్టీ కాలనీలో సోమవారం కొండ చిలువ కలకలం రేపింది.సుమారు రెండు గంటల పాటు గ్రామంలోని ప్రజలు భయాందోళనకు గురయ్యారు.చివరికి కొండ చిలువ గ్రామస్తుల చేతిలో హతమైంది.దీంతో గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## కాంగ్రెస్ ఏడాది పాలనలో

# ప్రజలు మెచ్చే పాలన ఇచ్చాం

### అంచెఅంచెలుగా అన్ని హామీలు నెరవేరుస్తాం
### తెలంగాణలో హుస్నాబాద్ అంటే గౌరవం తెచ్చే విధంగా అభివృద్ధి చేస్తా
### ప్రజాపాలన విజయోత్సవ సభలో మంతి పొన్నం



**ప్రజాపక్షం /హుస్నాబాద్:** కాంగ్రేస్ ఏడాది పాలనలో ప్రజలు మెచ్చె విధంగా పరిపాలన అందించామని ముందు ముందు మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీ మేరుకు ముందుకు పోతున్నమని తెలంగాణ బి సి మరియు రవాణశాఖ మమంత్రి పొన్నం ప్రభకర్‌గౌడు అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్ని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అప్పులతో కూరుకు పోయిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అరు గ్యారింటిలను అంచెలంచెలుగా అమలు చేసి తీరుతామని అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచితబస్సు, 200 యునిట్ల ఉచిత కంటు, గ్యాస్ సబ్సిడి, రైతులకు సన్నరకం వడ్లకు 500 బోనస్ అమలు చేశామని పేర్కోన్నారు. రైతులకు 2లక్షల రుణమాపిలో ఉన్న కొన్ని లొటు పాట్లను సవరించి వారిటిని పూర్తి స్థాయిలో రుణమాఫి చెస్తామన్నారు.హుస్నబాద్‌లో ఉన్నటువంటి గౌవవెల్లి ప్రాజెక్టును పూర్తిచేసి వాటికి ఉన్నటు వంటి ఉపకాల్వల నిర్మాణలకు రైతు సహకరిస్తే ఈ ఏడాదిలోనే ప్రతి ఊరుకు సాగునీరు అందిస్తామని అన్నారు. హుస్నబాద్‌లో విద్య,వైద్య సదుపాయాలను మెరుగు పరిచి యువతకు ఉద్యోగా అవకాశాలను కల్పిస్తామన్నారు. హుస్నాబాద్ అంటే తెలంగాణలో ఒక ప్రత్యేకమైన స్థానం కొసం అభివృద్ధి చేసి తీరుతామని పేర్కోన్నారు. కాంగ్రేస్ ఏడాది పాలనలో హుస్నాబాద్‌ను ఎంతో అభివృద్ధి చేశామని మరో నాలుగేళ్లలో తెలంగాణ రూపురేఖలు మార్చేవిధంగా అభివృద్ధిప్రణాళికలను రూపోందిస్తున్నామని అన్నారు. ఈ సందర్బంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై కళాకారులతో పాటల రూపంలో ప్రజలకు కళ్లుకు కట్టినట్లుగా చూపించారు. ఈ సందర్భంగా కాళాకారులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనుచౌదరి, జిల్లా గ్రాందాలయ చైర్మెన్ లింగమూర్తి, సహకార సంఘం చైర్మెన్ బొల్లిశెటి శివయ్య, తహాశీల్దార్ రవిందర్‌రెడ్డి, కమీషనర్ మల్లికార్జున్, చిత్తారి పద్మ, మార్కెట్ కమీటి కాబొవు చైర్మెన్ తిరుపతిరెడ్డి, సైదాపూర్ మార్కెట్ చైర్మెన్ సుధాకర్, కౌన్సిలర్లు సరొజన, రాజు, అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు

## మధ్యాహ్న భోజన పథకం అమలును పర్యవేక్షించాలి

### జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతి గృహాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలును పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని కలెక్టరేట్ హాల్‌లో అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేష్ కుమార్‌లతో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై డేటా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో వేగం పెంచాలని, అందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్‌ను ప్రణాళికబద్దంగా రూపొందించుకుని, ఎప్పటికపుడు పరిశీలిస్తూ వారం లోగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఆర్డీవో వసంత, డీఈవో రాము, డీపీవో స్వరూప, డీవీవో రామారావు నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# వరి కొయ్యలను కాల్చొద్దు



ప్రజాపక్షం/మంగపేట: యంత్రాలతో వరి కోతలు ముగిసిన వెంటనే వరి కొయ్యలను రైతులు దహనం జరుగుతుంది. వరి కోతలను యంత్రాలతో కోసిన తర్వాత పొలాల్లో ఎత్తైన కొయ్యలు మిగిలపోతున్నాయి. రెండవ పంట వేసేందుకు వీలుగా వాటిని రైతులు తగలబెడుతున్నారు. దీనితో భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గి కొంత కాలానికి నిస్సారవంతంగా అవుతున్నాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు, పరిశోధన కేంద్రాలు చెబుతున్నాయి. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం వలన అరవై కిలోల కార్బన్ మోనాక్సైడ్‌తో పాటు పద్నాలుగు వందల కిలోల కార్బండయాక్సైడ్ గాలిలో కలుస్తుందని దీనిలో వాయి కాలుష్యం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ ఎన్‌జిఓ సంస్థ వరి కొయ్యలను కాలపెట్టకండి కలియదున్నండి అనే నినాదంతో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. వరి కొయ్యలను కాలబెట్టడం ద్వారా జరిగే నష్టాలను అనర్థాలను రైతులకు వివరిస్తున్నారు. ఇందు కోసం గ్రామాల్లో ప్రత్యేక రైతు శిక్షణ కార్యక్రమాలు ప్రచార కార్యక్రమాలు పెద్దయెత్తున నిర్వహిస్తున్నారు. నేల పొరల్లో తేమశాతం ఆవిరి దిగుబడులపై ప్రభావం పడుతుందని వరిని కోసిన వెంటనే నేలలో మిగిలిన తేమను ఉపయోగించుకొని దున్నడం వలన కొయ్యలు మట్టిలో కలిసి కుళ్లే ప్రక్రియ ప్రారంభమవుతుందని, దీనితో నేలలో పగుళ్లు వచ్చి వర్షపు నీరు నేలలో ఇంకుతుంది. తద్వారా నేత కోతకు గురికాదని, తదుపరి నాట్లు వేయడానికి ముందు దమ్ము చేసేటప్పుడు ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ వేయడం వలన కొయ్యలు త్వరగా కుళ్ళి సేంద్రీయ పదార్థంగా మారుతుంది. దీనితో దిగుబడి సైతం పెరుగుతుంది. టన్ను వరి గడ్డి పెరగడానికి భూమి నుండి 6.2 కిలోల నత్రజని 1.1 కిలోల భాస్వ రం, 18.9 కిలోల పొటాషియంతో పాటు సూక్ష్మ పోషకాలు అవసరం వరి కొయ్యలను భూమిలో కలియదున్నడం వలన ఈ పోషకాలాన్ని తిరిగి నేలకు చేరుతాయి. లేదంటే పంట వ్యర్థాలను కంపోస్టు పద్దతిలో సేంద్రియ ఎరువుగా మార్చవచ్చునని వికాస్ అ గ్రి ఫౌండేషన్ రైతలకు వివరిస్తూ చైతన్య పరుస్తోంది. వరి కొయ్యలు కాల పెట్టకుండా కలియదున్నే రైతుల కు ప్రదర్శన క్షేత్రాల క్రింద ఏర్పాటు చేసి యాభై కే జీల సింగిల్ సూపర్ ఫాస్పేట్ ఎరువును యాభై శాతం రాయితీపై అందజేస్తుంది. వాయు కాలుష్యం తగ్గింపుపై రైతులను చైతన్యపరుస్తున్నామని, వ్యవసాయరంగంలో వరికొయ్య కాల్చడాన్ని నివారించడానికి రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు కార్యక్రమాలు, ఇందుకోసం వ్యవసాయశాఖ, ఏరువాక కేంద్రాలు కృషి విజ్ఞాన కేంద్రాల సాంకేతిక సహకారాన్ని తీసుకుంటున్నామని, వాయు కాలుష్యాన్ని తగ్గించే రైతులకు ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేసి రాయితీపై సింగిల్ సూపర్ ఫాస్పేట్ ఎరువును అందజేస్తున్నామని వికాస్ అగ్రి ఫౌండేషన్ చైర్మన్ నాసిరెడ్డి సాంబశివారెడ్డి అన్నారు.

## నాయకపోడ్‌ల చరిత్ర మొత్తం గట్టమ్మ మూలంతో ముడిపడింది

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** నాయకపోడ్‌ల చరిత్ర మొత్తం గట్టమ్మ మూలంతో ముడిపడి ఉందని ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ అన్నారు. గట్టమ్మ వారుసులు కొత్త సురేందర్ నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజీ పరిశోధన బృందం గట్టమ్మ మూలంపై చేసిన పరిశోధనలో అనేక విషయాలు బయటకు వచ్చాయి. చరిత్ర లేదు గట్టమ్మ నాయకపోడులది కాదు అనే క్రమంలో కొన్ని వేల సంవత్సరాల చరిత్రని కొండ గృహాల్లో ఉందని నిర్ధారణ బృందం చేసింది. మా పరిశోధన కేంద్రం సేకరణ చేసిన తాలపత్రం మూలంలో ఉన్న ఆధారంగా 4 కిలోమీటర్ల పాటు అడవిలో నడిచి పురాతన చరిత్ర కలిగిన 5 కొండలను, 3 కొండ గృహాలను, కొలనును, కోనేరుని, పాత గద్దెను గుర్తించడం జరిగింది. పూర్వ కాలంలో ములుగు గ్రామంని మొదటగా పొందించిన వారు కొత్త అనే ఇంటి పేరు గల వారు ఈ జాతర నిర్వహణ ఈ కొండ ప్రాంతంలో నడిపారని బృందం నిర్ధారణ చేసింది. దీనిలో భాగంగా సోమవారం గటమ్మ గుట్టపై వీటిని సేకరణ చేయడం జరిగిన పరిశోధన అంశాలను పుస్తక రూపంలో తీసుకువచ్చి పూర్వ చరిత్రని బతికించనున్నట్లు పరిశోధన కేంద్రం డైరెక్టర్ కాక నరిసింగరావు, జాయింట్ డైరెక్టర్ బుగ్గ కోటేశ్వర రావు, మేడారం ఆదివాసీ మ్యూజిఎం అసిస్టెంట్ క్యూరేటర్ కురసం రవి, ఇర్స ప్రభాకర్‌లు అన్నారు. గట్టమ్మ దేవర పూర్వం మేడారం సమ్మక్క తల్లికి అంగ రక్షకులుగా ఉన్న అయిదుగురు వ్యక్తులలో ముఖ్యమైన వ్యక్తి అని అన్నారు. లక్ష్మి దేవర చరిత్ర కూడా చాలా పురాతమైనది అన్నారు. నాయకపోడు తెగలోని పూర్తి వంశవృక్షం, గోత్రాల ఏర్పాటు, తెగలోని ఇంటి పేర్లు ఎలా వచ్చాయనేది కూడా అక్షర రూపం తీసుకువస్తామన్నారు. నాయకపోడు జాతి మొదటి వ్యక్తి అజరయ్య లక్ష్మి దేవి వారికి పుట్టిన కొడుకులు ధర్మరాజు, నాయకపోడు గోత్రం, అర్జున్ రాజు(చెంచయ్య) మాధిల గోత్రం, నకల రాజు(గురువయ, పడుపునీల గోత్రం, సహాదేవ రాజు(దారయ్య), నల్ల నీల గోత్రమని అన్నారు. ఇలా వీరి చరిత్ర నిర్మాణం చేయనున్నట్లు కేంద్రం పేర్కొంది. గట్టు పెళ్ళి వాల ఆడబిడ్డ గట్టమ్మ నీ గట్టయ్య చేసుకోవడం వలన కొత్త అనే వంశం ఏర్పడింది. అందుకే గట్టమ్మ తల్లి ఈ వంశస్తుల నేటికి కొలుస్తున్నారు. ఈ పరిశోధన సెంటర్ సభ్యులు గట్టిపల్లి అర్చున్,కాక నితిన్, ఉనెని మధు, గట్టమ్మ ప్రధాన పూజారులు కొత్త సదయ్య, కొత్త లక్ష్మ య్య, అరిగెల సమ్మయ్య, ఆకుల మొగిలి, తదితరులు పాల్గొన్నారు.



## రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

### ఎమ్మెల్యే గండ్ర సత్తన్న దంపతులు



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల పరిధిలో భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు పద్మ దంపతుల సొంత గ్రామమైన బుద్ధారం శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మాసాలన్నిటిలో కార్తీకమాసానికి ప్రాముఖ్యత ఎక్కువ అందులోను కార్తీకమాసం సోమవారం అనేది చాలా పవిత్రమైనది ఈ రోజున శివుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే దరిద్రాలన్నీ తొలిగిపోతాయినీ వారు అన్నారు. కార్తీక మాస సోమ వారం లో శివుడిని ఆరాధిస్తే ఆయన అనుగ్రహం పొంది సకల పాపాలు తొలగితాయని అదృష్టం కలిసి వస్తుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు.

## పౌష్టికాహారం పంపిణీలో ప్రత్యేక శ్రద్ధ

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** పౌష్టికాహారం పంపిణీలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంన్నామని సిడిపిఓ రాధిక అన్నారు. సోమవారం ప్రజాపక్షంతో ఆమే మాట్లాడారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ సిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని అన్నారు.గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనత నివారణకు ప్ర త్యేక చర్యలు చేపడ్తున్నామని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ పోషక లోపం ఉన్న చిన్నారులను గుర్తించి ప్రత్యేక పౌష్టికాహారం అందిస్తున్నామని అన్నారు.వైద్యాధికారుల సహాకారంతో ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్ల సమన్వయంతో గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఆరోగ్య సమస్యలపై వైద్యం పొందేలా సూచిస్తున్నామని అన్నారు.పౌష్టికాహార లో పం ఉన్న గర్భిణీలు చిన్నారుల కోసం పోషణ్ అభియాన్, పోషన్ పక్వాడ్, పోషన్ మాహ్ పథకాలలో భాగంగా ప్ర త్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నామని అన్నారు. లబ్ధిదారులకు పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని ప్రత్యేకంగా పరిశీలించాక పంపిణీ చేస్తున్నామని పౌష్టికాహారం పంపిణీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని అన్నారు. దీంతో పాటు చిన్నారుల విద్యకు ప్రాధాన్యతనిస్తూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చిన్నారుల విద్యకు ఫ్రీ స్కూల్ బుక్స్,ప్రొఫైల్స్ ,అభివృద్ధికి చార్ట్‌లు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు.

## యాదవ సంఘం మండల అధ్యక్షుడు ఎన్నిక

**ప్రజాపక్షం/టేకుమట్ల** :మండల యాదవ సంఘం నూతన కమీటిని మాజీ మండల అధ్యక్షుడు పోతన వేని ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామం అమ్మ గార్డెన్‌లో ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతన మండల అధ్యక్షుడు మాధం కోంరయ్య,ప్రధానకార్యదర్శులుగా అంబుల కుమార్,కుర్రె మల్లయ్య,ఉపాధ్యక్షులుగా తోడేటి కుమర్,దాసరి కుమార్,కార్యదర్శిగా మద్దెల కుమార్,బూర్గుల లక్ష్మ య్య,కోశాధికారిగా ఎడ్ల రమేష్,సంయుక్త కార్యదర్శి అరేపల్లి తిరుపతి,ముఖ్య సలహాదారులుగా బండారి చేరాలు ,నూనేటి రాజు యాదవ సంఘం సభ్యులు తదితరుల పాల్గొన్నారు.

## నోట్ బుక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/మల్హర్** :మండలం లోని ఎడ్లపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తాజా మాజీ జడ్పీటీసీ ఐత కోమలరాజిరెడ్డి సాకారంతో నోట్ బుక్కులను పంపిణి చేశారు. పాఠశాలలో చదువుతున్న యాభై మంది. విద్యార్థులకు ఉచితంగా గణితం, నోట్ బుక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ హెచ్ఎం సుదర్శనం, మత్సశాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జంగిడి సమ్మయ్య, నాయకులు పోచయ్య, లచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ప్రయోజనం కోరే ప్రజా నాయకుడు శ్రీధర్‌బాబు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దురర్గయ్య

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**రైతుల ప్రయోజనం కోరే ప్రజా నాయకుడు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని కాంగ్రేస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,మాజీ ఎంపిటీసి మంచినీళ్ల దుర్గయ్య సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాల పూర్తైన సందర్భంగా చిన్న కాళేశ్వరానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.చిన్న కాళేశ్వరంతో ఈ ప్రాంత రైతులకు మేలు జరుగుతందని తెలిపారు.ప్రకటించిన ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంటే ఓర్వలేక కొందరు తప్పుడు విమర్శలు చేస్తున్నారని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో కోట్లు కొల్లగొట్టి ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేసారని విమర్శించారు.ఈ ప్రాంత రైతుల మేలు కోరి చిన్నకాళేశ్వరాన్ని ప్రారంభిస్తే గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో చిన్న కాళేశ్వరాన్ని విస్మరించింది తెలిపారు.పర్షవేన నాగేష్ యాదవ్,ఆకుదారి మల్లేష్,మాదరి రమేష్,నగునూరి మొండయ్య గౌడ్,వెన్నపురెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కార్తీక చివరి సోమవారం కోటగుళ్లలో భక్తుల కోలాహలం



**ప్రజాపక్షం/గణపురం:** కార్తీకమాసం చివరి సోమవారం కోటగుళ్లకు భక్తులు పోటెత్తారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు కార్యక్రమాలు ప్రారంభించగా తహసిల్దార్ అంబటి రజిత, సిసిఎస్ ఎస్ఐ మచ్చ సుచరిత సాంబమూర్తి దంపతులు రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నందీశ్వరుడు తులసి కోట, నాగదేవుని వద్ద దీపాలను వెలిగించి దీపదానాలు చేశారు. రుద్రాభిషేకం అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారిని పట్టు వస్త్రలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం తహసిల్దార్ అంబటి రజిత, ఎస్ఐ సాంబమూర్తి సుచరిత దంపతులకు అర్చకులు నాగరాజు శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# లింగ వివక్షత లేని సమాజాన్ని నిర్మించాలి

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** మహిళ హక్కులను కల్పించడానికి సమిష్టి కృషి అవసరమని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు,రచయిత్రి,సామజిక వేత్త అనిశెట్టి రజిత అన్నారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన మహిళ లపై హింస వ్యతిరేక దినం వైట్ రిబ్బన్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ, కుటుంబం నుండి ఆడ, మగ తేడా లేకుండా సమాన పరిస్థితి కల్పించాలని అన్నారు. మహిళలపై, ఆడ పిల్లల పైన జరుగుతున్న హింస, వేధింపులు, అత్యాచారాలు ప్రధాన సమస్యలని, మహిళల భద్రత మన అందరి భాద్యత అని అన్నారు. లింగ ఆధారిత హింస కుటుంబాలలో, సమాజంలో, పని చేసే చోట ఎక్కువ కనిపిస్తుంది అని, ఎన్నో అవరోధాలు ఎదుర్కొని మహిళలు అత్యున్నత స్థాయిలను అందుకుంటున్నారని అన్నారు. మహిళల హక్కులు నిర్వీర్యం కాకుండా చూడాలని, ప్రాథమిక హక్కులు కూడా కోల్పోతున్నారని అన్నారు. మహిళల హక్కులు కల్పించడానికి సమాజంలోని వ్యక్తులు, వ్యవస్థలు సమిష్టి కృషి,సమన్వయం అవసరం అని అన్నారు. సర్వోదయ సంస్థ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ, మహిళ హక్కులను కల్పించడమే మహిళా సంక్షేమమం అని, మౌనాన్ని వీడి గళం ఎత్తి, ఏకమైనప్పుడే సమానత్వం సాధిస్తామని అన్నారు. సమాన హక్కులు, భాగస్వామ్యంతో స్త్రీ, పురుష సమానత్వం వస్తుందని అన్నారు.




ఈ కార్యక్రమంలో డాక్టర్ రామలక్ష్మి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా మహిళలో స్ఫూర్తిని ఇచ్చే విధంగా, వారి హక్కులను కాపాడేందుకు, హింసను నిర్మూలించే విధంగా నవంబర్ 25ను జరుపుకుంటున్నామన్నారు. 1960లో మీరాబెల్ సిస్టర్స్ హత్య ఆధారంగా స్త్రీ హింస వ్యతిరేక దినం వైట్ రిబ్బన్ డే గా జరుపుకుంటున్నామని అన్నారు. 1999 డిసెంబర్ 17న ఐక్య రాజ్యసమితి మహిళా హింసా వ్యతిరేకత గురించి అవగాహన కల్పించాలని అధికారికంగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. వర్ధన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ డెబోరా మాట్లాడుతూ నవంబర్ 25నుండి డిసెంబర్ 10వరకు 16రోజులు మహిళా క్రియాశీలక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని, ప్రత్యేకంగా మహిళ హక్కులు,సంక్షేమం కోసం పని చేయాలని హక్కులు కాపాడతామని, హింసని వ్యతిరేకిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ప్రాజెక్ట్ సూపర్వైజర్స్ లలిత, సువర్ణ, నీరజ, మాధవి లత, సర్వో దయ సిబ్బంది ఇందిర, ఫీల్డ్ ఆఫీసర్స్ రవీందర్, అక్తర్, వాణి, నరేష్, చేరాలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/నర్సంపేట :** శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 12వ రోజు మహా అన్నదానం ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు, కమిటీ బృందం ఆధ్వర్యంలో మహా అన్నదానంలో దాతలుగా వచ్చిన అజ్మీర స్పందన కార్తీక్ సబ్ రిజిస్టర్ ఖమ్మం, అక్కపెల్లి రమాదేవి సాంబయ్య శ్రావణ్ బ్రుకు, మాలోతు విజయ వెంకటేశ్వర్లు, బస్వ సాయి శ్రీ సందీప్, బానోతు శ్రీలత వెంకన్న దంపతుల కుమారుడు గౌతమ్, యాప చెట్టు తండా ఆలయంలో అర్చకులు తివారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామికి నైవేద్యం సమర్పించి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్శహించారు. ఈ



కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీ నారాయణ, పిన్నా రామనాథం, బండారుపల్లి చెంచారావు, ఆకుల ప్రభాకర్, బీరం రవీందర్ రెడ్డి, శ్రీరాం కిరణ్, పాలకుర్తి శ్రీనివాస్, వజినేపల్లి శ్రీను, అనంతుల రాము, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, మల్యాల రాజు, శ్రీరాముల కార్తీక్, భరత్ స్వామి, గిరగాని దుర్గేష్ గౌడ్, సతీష్, కాట రఘు, ఆలయ గురుస్వాములు అర్చకులు, గందె సంజీవరావు, గుమస్తా దేశి రాము, శ్రీధర్, మర్రి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు కనీస మద్దతు ధర అమలు చేయాలి

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి:** పత్తి రైతులకు కనీస మద్దతు ధర అమలు చేయాలని, ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా క్వింటాలుకు రూ.475లు బోనస్ ఇవ్వాలని తెలంగాణ పత్తి రైతుల రాష్ట్ర సదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని ఏసి రెడ్డి నగర్ లోని కుసుమ రఘునాథ్ భవన్ లో తెలంగాణ పత్తి రైతుల




సంఘం ఆధ్వర్యంలో పత్తి రైతుల రాష్ట్ర సదస్సు పుచ్చకాయల కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో పత్తిసాగు విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. 202425లో 43.76లక్షల ఎకరాల్లో సాగుచేయగా, అంతకు ముందు సంవత్సరం 202324లో 44.52 లక్షల ఎకరాల్లో సాగైందన్నారు. గరిష్టంగా 55 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. 202425లో రాష్ట్ర పత్తిసాగు గరిష్ట విస్తీర్ణంలో దాదాపు 11.24లక్షల ఎకరాల మేర విస్తీర్ణం పడిపోయిందన్నారు. పత్తి సాగు ఖర్చు ఒకవైపు పెరుగుతుండగా రెండో వైపు ఆదాయం అస్థిరంగా తగ్గుతూవస్తోందన్నారు. జాతీయ ఉత్పత్తిలో తెలంగాణ పత్తి 16.43శాతంతో మూడోస్థానంలో ఉందన్నారు. మహారాష్ట్ర 26.68శాతం, గుజరాత్లో 23.53 శాతంతో మొదటి, రెండు స్థానాలను ఆక్రమిస్తున్నాయి. పత్తి మద్దతు ధర 202425లో క్వింటాలుకు మధ్యస్థ పింజపొడుగు రకానికి రూ. 7121 కాగా పొడుగు పింజ రకానికి రూ.7521లు నిర్ణయించబడిందన్నారు. కేంద్ర వ్యవసాయోత్పత్తుల ఖర్చులు, ధరల కమీషన్, పత్తి దిగుబడి తెలంగాణలో హెక్టారుకు 15.76 క్వింటాలుగా అంచనా వేయగా రాష్ట్ర ప్రభుత్వ అంచనా 13.06 క్వింటాల్లు మాత్రమే రాష్ట్ర పత్తి ఉత్పత్తి ఖర్చుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం పత్తికి మద్దతు ధరను క్వింటాలుకు రూ.7121లుగా నిర్ణయించాలని సూచించగా కాని కేంద్రం నిర్ణయించిందన్నారు.క్వింటాలుకు రూ.7521మాత్రమే ఇవ్వడంతో రైతులు పూర్తి ఉత్పత్తి ఖర్చులను రాబట్టుకొలేకపోతున్నారన్నారు. కేంద్రం నిర్ణయిస్తున్న మద్దతు ధర రాష్ట్ర రైతులకు పత్తిసాగును నిరుత్సాహపరుస్తుందని, ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలన్నారు. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, బొంతు రాంబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదినేని రమేష్, రాష్ట్ర నాయకులు మర్తినేని పాపారావు, భూక్యా చందు నాయక్, చల్ల నరసింహా రెడ్డి, కడియాల వీరాచారి, తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** రాష్ట్రంలో రైతులు, గిరిజనులు, దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా సోమవారం మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన తలపెట్టిన రైతు ధర్నా కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర తొలి వరంగల్ మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ ఎత్తున పెద్ద కాన్వాయిలో తరలివెళ్లారు. అనంతరం నరేందర్ జెండా ఊపి కార్యకర్తల భారీ కాన్వాయిని ప్రారంభించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావుపేట గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందిన దుండి మనూష కు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు మంజూరు కావడంతో సోమవారం రోజు గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఉడుగుల అశోక్ మనుష తల్లి సరోజనకు 17 వేల రూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బిరం రమేష్, యాసం హరికృష్ణ, బోలా రమేష్, మాలి హనుమంతు, గుద్దేటి రవి, వద్దే ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత హెల్త్ క్యాంప్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** వరంల్ రోడ్డు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిఎన్ఆర్ నర్సింగ్ హోంలో ఉచిత హెల్త్ క్యాంప్‌ను సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ వివిఎం జయుడు హాజరై 42మందికి బిపి, షుగర్, ఈసిజి, లిపిడెప్రొ ఫైల్, సిబిపి, స్కానింగ్, హెచ్‌బిఏ1సి, ఎల్ఎఫ్‌టి, ఆర్ఎఫ్‌టి వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ వి ఎం జేయుడు మాట్లాడుతూ ఆహార నియమాలు పాటిస్తూ, ప్రతిరోజు నడక, క్రమం తప్పకుండా వ్యాయామం, యోగాసనాలు చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈసందర్భంగా డాక్టర్ వి ఎం జయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రవి కృష్ణ, నాగిశెట్టి ప్రసాద్, మోతె ఇంద్రసేనారెడ్డి, పెండెం భాస్కర్ , శ్రీకాంత్, వీరారెడ్డి,వెంకన్న, సురేష్, శ్రీనివాస్, పెండెం రాజు మొదలగు వారుపాల్గొన్నారు.

# సాగర్‌ను పరామర్శించిన విలేకరులు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** విలేకరి సాగర్‌ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, నయీం, వేణు, భరత్, ఐజేయూ సెక్రటరీ ప్రసాద్, సీనియర్ జర్నలిస్టు మధు, యుగంధర్, చైతన్య, నాగరాజు, వెంకటేశ్వర్లు , సంతోష్ పరామర్శించారు.

# రైతుకు భరోసా కల్పించే ప్రభుత్వం మాది



**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ రాష్ట్రంలో రైతుకు భరోసా కల్పించే ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వమని వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నాగారంలో సోమవారం ఝాన్సీ మహిళా సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతుకు పూర్తి భరోసా కల్పిస్తుందని, అప్పుడే రైతు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటారని అప్పుల బాధల నుండి బయట పడతారని ఆయన ఆశ భవాని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం శ్రీనివాస్, సిసి వెంకట్, విఓఏ లు సమ్మెట శ్రీనివాస్, సమ్మెట కవిత, వివో అధ్యక్షరాలు రాళ్ల తెబ్బ కోమల, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్, దాసరి పద్మ, నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్లు జమ్ముల సోమయ్య, బొమ్మెర బోయిన రమేష్, నెక్కొండ మాజీ ఎంపీటీసీ ఈదునూరి ప్రభాకర్, పిఎసిఎస్ డైరెక్టర్ జంగ్గీ లక్ష్మి రాములు, మాజీ వార్డ్ సభ్యుడు నాంపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రాయపురం లక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి వైజ్ఞానిక ప్రదర్శనలు:డిఇఒ జ్ఞానేశ్వర్

**ప్రజాపక్షం/నర్సంపేట:** ఈనెల 25,26, 28 తేదిలలో నర్సంపేట మండలం మహేశ్వరంలోని శివాని పబ్లిక్ స్కూల్ లో మూడు రోజుల పాటు జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ ను నిర్వహించనున్నట్లు వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్ నేడోక ప్రకటన లో తెలిపారు. జిల్లాస్థాయి సైన్స్‌ఫెయిర్ ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఇందుకోసం అన్నిఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ, సృజనాత్మకతను పెంపొందించేందుకు సైన్స్‌ఫెయిర్ దోహదపడుతుందని. ప్రస్తుత సొసైటీకి అవసరమైన ఎగ్జిబిట్లను సైంటిఫిక్ ఆలోచనతో రూపొందించాలని సూచించారు. సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించబోయే విద్యార్థులు 26న సైన్స్ ఫెయిర్ ప్రాంగణంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 500 వరకు ఎగ్జిబిట్లు ప్రదర్శించే అవకాశం ఉందని, వరంగల్ జిల్లాలోని 13 మండలాల నుంచి సుమారు 5వేల మంది విద్యార్థులు ప్రదర్శనను వీక్షించేందుకు వస్తారని తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వరంగల్ డీఈవో కోరారు.

# వెంకటయ్య, గాదె ఎల్లయ్య కుటుంబాలకు పరామర్శ



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** హన్మకొండ జిల్లా ఐనవోలు మండలంలో అనారోగ్యం కారణంగా మృతి చెందిన మృతుల కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవిందర్ రావు పరామర్శించారు. ఐనవోలు మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కాటబోయిన వెంకటయ్య, అదే గ్రామానికి చెందిన గాదె ఎల్లయ్య అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవిందర్ రావు మృతుల స్వగృహానికి చేరుకొని పార్థివ దేహాలను సందర్శించి భౌతిక కాయాలపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఐనవోలు దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య, నాయకులు డబ్బా శ్రీనివాస్, బొల్లెపల్లి పర

## డాటా ఎంట్రీ ప్రారంభించిన ఎంపిడిఒ



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** విట్స్ కళాశాలలో డాటా ఎంట్రీని సోమవారం ఎంపిడీఓ ప్రారంభించారు. సామాజిక, ఆర్థిక, ఉద్యోగ ఉపాధి రాజకీయ కుల గణన సర్వేలో భాగముగా ఆత్మకూరు మండలంలో ఇంటింటి సర్వే సుమారుగా 97 శాతం పూర్తికాబడినవి. సర్వేఫారాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత వెబ్సైట్ నందు నమోదు చేయుటకు గాను సోమవారం గూడెపాడు క్రాస్ రోడ్ నందు గల విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 44 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చి సర్వేను నమోదు చేయుటకు తగు ఏర్పాట్లు చేయబడిన. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం శ్రీనివాస్ రెడ్డి, ఎంపిఓ విమల, ఎంపీఎస్ఓ శ్రీదేవి , పంచాయతీ కార్యదర్శులు, ఎన్యూమరేటర్లు, డాటా పర్యవేక్షణ అధికారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రణధీర్ రెడ్డి సహాయం

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన కోటగిరి మల్లయ్య గౌడ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర యువజన నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి మృ తుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా రణధర్ రెడ్డి మాట్లాడుతూ మృతుని కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, తనవంతు సహాయం కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు కుండే కృష్ణంరాజు, వెన్నపురెడ్డి నాగరాజు, మండల పార్టీ యూత్ కార్యదర్శి మంగరాజు, యూత్ కార్యదర్శి కొమ్ముల శ్రవణ్,కుండే మహేందర్, కమలాకర్ రెడ్డి, దురిశెట్టి శ్రవణ్, ఇలసారపు చంద్రమౌళి, సుద్దాల అనిల్, ఉప్పుగళ్ళ రాజు, బయ్యగాని శివ, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్‌ను కలిసిన కాపు సంఘం నాయకులు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు, ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం నగరంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను పలువురు మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రవికుమార్, కార్యదర్శి పేరు కారి శ్రీధర్, జిల్లా నాయకులు పుప్పాల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం పై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం 2007పై హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, హెల్ప్ ఏజ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే హాజరై మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా న్యాయ సేవలను అందిస్తుందని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న సేవలను అందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదరపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధికారులందరూ సంబంధిత కార్యాలయాలన్నింటిలోనూ వృద్ధులకు ప్రత్యేక సేవలను అందించాలని అన్నారు. కార్యాలయాలకు వచ్చే వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సత్వర సేవలందించాలని పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో వయోవృద్ధుల చట్టంపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వయోవృద్ధులను వారి పిల్లలు, కుటుంబీకులు పట్టించుకోనట్లయితే రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ అధికారి శ్యాం కుమార్, ఎఫ్ఆర్వో రవికృష్ణ, ఇతర జిల్లా అధికారులతో పాటు వయోవృద్ధుల సంక్షేమ సంస్థ విద్యారణ్యపురి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/హనుమకొండ:** వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీల సత్వర పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 156 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జడ్పీ సీఈవో విద్యాలత, డిఆర్డీవో మేన శ్రీను, ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్‌హాల్‌లో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్జీదారుల నుండి 42 దరఖాస్తులను స్వీకరించారు. ఆర్జీదారుల సమస్యలను తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారంలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఆర్డీవో వసంత, డీఈవో రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిని సరస్వతి, డీడబ్ల్యూవో ఫ్లోరెన్స్, డీఏవో రామారావు నాయక్, డీపీవో స్వరూప, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ల నిర్వాకంతో ఉద్యోగులపై పని ఒత్తిడి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** తహసీల్దార్ల నిర్వాకంతో రెవెన్యూ ఉద్యోగులపై పని ఒత్తిడి పెరిగి అనారోగ్యం పాలవుతున్నారని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన అసోసియేషన్ ముఖ్య నాయకుల సమావేశంలో రవి మాట్లాడారు. నిర్మల్ జిల్లా కడెం మండలంలో గిర్దావర్‌గా పనిచేస్తున్న తక్కన్న విధి నిర్వహణలోనే ఒక్కసారిగా పక్షవాతంతో కుప్పకూలిపోయాడని, దీనికి అక్కడి తహసీల్దారు సుజాతరెడ్డి ఒత్తిడే కారణమని తెలిపారు. అక్కడ పనిచేస్తున్న ఇద్దరు గిర్దావర్‌లలో ఒకరిని డిప్యూటేషన్‌పై నిర్మల్ ఆర్‌డిఓ కార్యాలయానికి పంపించి ఉన్న ఒక్కరితో మొత్తం పనిచేయిస్తూ విచారణ నివేదికలు త్వరితగతిన అందాలని తహసీల్దారు ఒత్తిడి చేయడంతో ఇద్దరు చేసే పనిని ఒక్కరు చేయలేక మానసికంగా ఇబ్బంది పడుతూ పక్షవాతానికి గురయ్యాడని తెలిపారు. సిబ్బందిని పెంచేది పోయి ఉన్న సిబ్బందిని డిప్యూటేషన్ల పేరుతో వేరే మండలాలకు పంపిస్తే అక్కడ ఉన్న సిబ్బంది పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. గతంలో తహసీల్దారు ఒత్తిడి చేస్తే నాయబ్ తహసీల్దారుతో సహా సిబ్బంది మొత్తం మూకుమ్మడి సెలవు పెట్టారని గుర్తు చేశారు. తహసీల్దారు సుజాతారెడ్డిని వెంటనే అక్కడి నుండి బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చాలా జిల్లాల్లో విభజించి పాలించు అనే చందంగా కొంత మంది తహసీల్దారులు, నాయబ్ తహసీల్దారులు ఒకటై క్రింది స్థాయి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అంతా మేమే, మేము చెప్పిందే నడవాలి అన్నట్లుగా ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న తహసీల్దార్‌లు తమ వైఖరిని మార్చుకోకుంటే క్రింది స్థాయి ఉద్యోగులు నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మహాధర్నాకు భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మహబూబాబాద్ మహాధర్నాకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లడం జరిగింది. లగచర్లలో దళిత, గిరిజన రైతులపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ సోమవారం తలపెట్టిన మహాధర్నాకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.



**ప్రజాపక్షం/నర్సంపేట :** మహబూబాబాద్ లో గిరిజన దళిత రైతులు పక్షాన నిలబడుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కలకుంట్ల తారకరామారావు ఆధ్వర్యంలో మహాధర్నా సోమవారం నిర్వహిస్తుండగా నర్సంపేట నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కొరకై ఉద్యమం చేసిన ఉద్యమకారులందరూ కలిసి, నాయకత్వం పిలుపుమేరకు అమరవీరులకు నివాళులర్పించి కేటీఆర్ చేపడుతున్న మహాధర్నాను విజయవంతం చేయడం కోసం మహబూబాబాద్ బయలుదేరారు.తొలుత అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సమితి నాయకులు దార్ల రమాదేవి, మచ్చిక నరసయ్య గౌడ్, బైరి తిరుపతిరెడ్డి, పులిగిల్ల యాదగిరి, అప్పాల సుదర్శన్, మంచోజు కళ్యాణ రాముడు, మునిగాల సాయి కృష్ణారెడ్డి, దండిగ రమేష్, దొంగల సురేష్, దోనాల రవి, గాండ్లోజు భాస్కర్, వేల్పుల సురేష్, పెండ్యాల యాదగిరి, మేడిద శ్రీనివాస్,మోడం కోటి తదితరులు పాల్గొన్నారు

## ఉచిత మెగా వైద్య శిబిరం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా మై హెల్త్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. సోమవారం పట్టణంలోని ధర్మకంచలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య మేడ శ్రీనివాస్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. హైదరాబాద్‌లోని మై హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు చేస్తూ వారికి సంబంధించిన అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు , అభిమానులు సుమారు 80 మంది రక్తదానం కూడా చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, చేర్యాల మార్కెట్ కమిటి చైర్మన్ నల్లనాగుల శ్వేత నాగచారి, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు రాంచందర్, బొట్ల శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరక్టర్ నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్ట్ నేషనల్ స్థాయికి నర్సంపేట విద్యార్థి ఎంపిక

**ప్రజాపక్షం/నర్సంపేట:** వెయిట్ లిఫ్ట్ నేషనల్ స్థాయి నర్సంపేట విద్యార్థి ఎంపియ్యారు. నర్సంపేట పట్టణం గాంధీ నగర్ రామాలయం వీధి నివాసితులు మాటేటి రజిత సాంబయ్యల కుమారుడు వంశీకృష్ణ ఈనె 24 రోజున రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ద్వారా ఏర్పాటు చేసిన వెయిట్ లిఫ్ట క్రీడాయందు మూడవ స్థానంలో గెలుపొందగా నేషనల్ స్థాయికి అర్హులయ్యారు. హన్మకొండలోని ములుగురోడ్డులో రామప్ప జూనియర్ డిఫెన్స్ కాలేజ్ కరస్పాండెంట్ తిరుపతి, కళాశాల పిడి కమల్ , జాతీయ స్థాయికి ఎంపికైన వంశీకృష్ణలను అభినందించారు.

# ప్రజా విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం, ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు అన్ని గ్రామ పంచాయితీలు, జిల్లాలోని అన్ని అమృత్ సరోవర్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం, ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గుర్తించిన ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించాలని తెలిపారు. భారత రాజ్యాంగ ఆమోదించిన రోజుకు గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్ 26న దేశ వ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు, ఉపాధిహామీ పనులు ప్రారంభించాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ లో ఉపాధి హామీ పథకం కింద కనీసం ఒక పనిని ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు. శాసన సభ్యులు, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు మరే ఇతర ప్రముఖ వ్యక్తులచే పనులు ప్రారంభించాలని ఆయన సూచించారు. ఇతరులకు ప్రేరణగా నిలిచిన వ్యక్తుల సహకారాన్ని హైలైట్ చేయడంతో పాటు ఉత్తమ సేవలు అందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సన్మానాలు చేయాలని తెలిపారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీలలో ఉపాధిహామీ పథకంలో అత్యధిక రోజులు పని చేసిన వ్యక్తులను గుర్తించి సత్కరించాలని పేర్కొన్నారు. పరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణలో కీలక పాత్ర పోషించిన పారిశుధ్య కార్మికులకు, గ్రామ పంచాయితీల నర్సరీలు నిర్వహణ, హరితహారం కార్యకలాపాలలో విస్తృతంగా పాల్గొన్న వ్యక్తులను గుర్తించి సన్మానాలు చేయాలని తెలిపారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, ఆర్డిఓ మంగీలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మీ ఆరోగ్యం.. మీ చేతుల్లోనే ఉంది



**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రగల్లపల్లి యూపిపిఎస్ పాఠశాల విద్యార్థులకు, గ్రామస్తులకు పొగాకు రహిత సమాజాన్ని నిర్మించడం కోసం చుట్ట, బిడి, గంజాయి, చెడు వ్యసనాలకు దూరం ఉండడం వలన మన ఆరోగ్యం మన చేతిలో ఉందని పల్లె దవాఖాన వైద్యాధికారి గ్యానస సోమవారం అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు నడుము కట్టి చెడు వ్యవసనాలకు పిల్లలు బానిస కాకుండా చూసుకోవాలని అన్నారు. టొబాకో ఫ్రీ అవేర్‌నెస్ ప్రోగ్రాం అవగాహన ప్రజల్లో కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కోటిరెడ్డి, ఏఎన్ఎం కన్యాకుమారి, రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ ఝాన్సీ రాణి, ఆశా కార్యకర్తలు ప్రసన్న, అరుణ, కన్నమ్మ, ముత్తమ్మ, జానకి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన పథకాలపై అవగాహన



**ప్రజాపక్షం/వాజేడు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాలపై వాజేడు మండలంలో అవగాహన కార్యక్రమం సోమవారం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన దినోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతి సారధి ఎండి రహీముద్దీన్ కళాబృందం మండలంలోని పలు గ్రామాలలో వాజేడు చెరుకూరు, జగన్నాధపురం, పెద్ద గొల్లగూడెం, గ్రామాలలో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళా యాత్ర నిర్వహించారు. అలాగే ఒక్కొక్క పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో ప్రజలలో చైతన్యం కల్పిస్తూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని పాటల ద్వారా వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సద్వినియోగపరచుకోవాలని ప్రజలలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్తి రవి, రాగుల శంకర్, రేలా విజయ్, అమ్మపాట తిరుపతి, గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సమస్యలు పరిష్కరించాలి

జిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** ఆదివాసీ గ్రామాలను ఐటిడిఎ పిఒ పర్యటించి వారి సమస్యలను పరిష్కరించాలని జిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారు. సోమవారం వెంకటాపురం ఆర్ అండ్‌బి గెస్ట్‌హౌస్ ఆవరణంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కమిటీ సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సాయి హాజరై మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాలను గాలికి వదిలేశారని, ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా తయారయ్యిందని అన్నారు. ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గ్రామాల్లో పర్యటించి ఆదివాసీ భూ సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పర్యవేక్షణ లేకపోవడంతో ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల భూములను వలస గిరిజనేతలు దౌర్జన్యంగా ఆక్రమించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. గ్రామాల్లో కనీసం చిన్న పిల్లలకు విద్యాబోధన నేర్చుకునే అంగన్‌వాడీ భవనాలు కూడా లేవని, ఆదివాసీ బిడ్డలను విద్యకు దూరం చేస్తూ మళ్ళీ అంధకారంలో నెట్టేస్తున్నారని ఆయన అన్నారు. ఇది కేవలం ప్రాజెక్టు అధికారి ఆదివాసీ గ్రామాలను పర్యటించి సమస్యలను తెలుసుకోవడం వలనేనని ఆయన ఆరోపించారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసీలు ఉద్యమించాలని లేదంటే గిరిజనేతరులు ఆదివాసీ చట్టాలను పాతర పెడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల భూ సమస్యలపై ఏటూరునాగారం ఐటిడిఏ స్పందించి ఆదివాసీ సమస్యలను శ్రద్ధ చూపాలని అన్నారు. లేని పక్షంలో ఆదివాసీ సమస్యలపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, నాయకులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి మైనింగ్, భూగర్భజలశాఖ, రెవెన్యూ, పంచాయితి, పోలిస్ శాఖల అధికారు లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టాలని తెలిపారు. జిల్లాలోని వాగుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. గ్రామాలలో ఇంటి నిర్మాణాల కోసం ఇసుక అవసరమైతే స్థానిక పంచాయితీ సెక్రటరీల ద్వారా రసీదు పొంది ఇసుక తరలించాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలనుండి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఉంటుందని, నిర్దేశించిన సమయం తదుపరి రవాణా చేస్తే వాహనాలు సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. పంచాయితీ కార్యదర్శులు ఇసుక అనుమతులపై రిజిస్టర్ మెయింటెయిన్ చేయాలని పేర్కొన్నారు. పోలీసు, రెవెన్యూ, మైనింగ్ తదితర శాఖల అధికారు లు తనిఖీలు చేపట్టి అనుమతులు లేని వాహనాలను అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఓ నారాయణ రావు, మైనింగ్ ఎడి జయరాజ్, భూగర్భజలాలు శాఖ ఎడి శ్రీనివాస రావు, ఆర్డిఓ మంగిలాల్, డిఎస్పీ సంపత్ రావు, తహసీల్దార్లు, సిఐలు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

**ప్రజాపక్షం/మల్హర్ :** క్రీడలతోనే స్నేహభావం పెంపొందుతుందని ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి సోమవారం అన్నారు. ఏఎమ్మార్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు ఆటలపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణి చేశారు. బాధ్యత సక్రమంగా నిర్వహించి పనిలో నైపుణ్యం ప్రదర్శించిన కార్మికులను అభినందించి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ డిప్యూటి హెడ్ మూర్తి, మేనేజర్ శ్రీనివాస్, ఎస్వో సురేష్, డీజీఎం రవి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తం



**ప్రజాపక్షం/బెజ్జంకి:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయ సమీపంలో పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో కళాకారులచే కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించి సైబర్ నేరాలు, పేకాల, రోడ్డు ప్రమాదాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలు వాటి వలన జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బాలరాజు, సంతోష్, కళాబృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రాథమిక వ్యవసామయ సహాకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి అన్నారు సోమవారం మండలంలోని సూరారం, బెగ్లూర్, ఎన్కపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని, దళారులను నమ్మి మేసపోవద్దని అన్నారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటైన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం సిఈఓ కుమ్మరి రాజబాపు, మాజీ చైర్మన్ వామన్ రావు. వ్యవసాయ సహాకార సంఘం కార్యాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండలంలోని వివిధ అభివృద్ధి పనులకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నుండి 2 కోట్ల 53 లక్షల రూపాయాలను విడుదల చేసిన సంధర్భంగా స్థానిక ఎంఎల్ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణకు, రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మండల ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వచ్చే నెల 3వ తేదీ వరకు జిల్లాలో కేంద్ర అధికారుల బృందం పర్యటన

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** రాష్ట్రంలో అమలవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కేంద్ర మానవాభివృద్ధి వనరుల సంస్థ అధికారుల బృందం జిల్లా పర్యటనకు వచ్చారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులతో కేంద్ర అధికారుల బృందం సమావేశమయ్యారు. సోమవారం నుండి వచ్చే నెల మూడో తేదీ వరకు జిల్లాలో ఎనిమిది మంది కేంద్ర అధికారుల బృందం పర్యటన ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ధర్మసాగర్ మండలంలోని ధర్మసాగర్, తాటికాయల, పెద్ద పెండ్యాల, ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, కామారం, పెంచికల పేట గ్రామాలను సందర్శించనున్నారు. వీటితోపాటు పరకాల మున్సిపాలిటీని కూడా సందర్శించనున్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల తీరుతెన్నులను కేంద్ర బృందం పరిశీలించనున్నారు. తొలిరోజు పర్యటనలో భాగంగా కేంద్ర బృందం ధర్మసాగర్ మండలం లో ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలనకు వెళ్లారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జడ్‌పి సిఇఒ విద్యాలత, డిఆర్డివో మేన శ్రీను, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంఎల్ఏ రాంచంద్రారెడ్డికి మాజీ మంత్రి హరీష్‌రావు నివాళులు

✻ కుటుంబసభ్యులను ఓదార్చిన హరీష్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా దొమ్మాట మాజీ ఎంఎల్ఏ రాంచంద్రారెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు. కొండపాక మండల కేంద్రంలో సోమవారం మాజీ ఎంఎల్ఏ రామచంద్రారెడ్డి మృతదేహానికి మాజీ మంత్రి హరీష్‌రావు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాత సానుబూతిని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ రాంచంద్రారెడ్డి తెలంగాణ తొలి సిఎం కెసిఆర్‌కు ఏంతో ఆత్మీయులన్నారు. నిత్యం ప్రజాసేవ, అభివృద్ధిపైన తపనపడ్డారన్నారు. రాంచంద్రారెడ్డి కోరిక మేరకు కెసిఆర్ గత ప్రభుత్వం 10 కోట్లు గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేశారన్నారు. కెసిఆర్ రాంచంద్రారెడ్డి ఆసుపత్రి వైద్య ఖర్చులకు గత ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని అందించారు. అదే విధంగా ఇంటి స్థలాన్ని మంజూరు చేసి గౌరవించుకున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో ఎంఎల్ఏగా ఉన్న ప్రజాసేవకు పాటుపడ్డట్లు తెలిపారు. ఆయన మృతి బాధకరమని,.దురదృష్టకరమన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అలాగే గోనేపల్లి గ్రామానికి చెందిన కూర రవీందర్‌రెడ్డి అంత్య క్రియల్లో పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. 2వ వార్డుకు చెందిన కౌన్సిలర్ మాతృమూర్తి మృతిచెందగా అంత్యక్రియల్లో పాల్గొని నివాళ్లు అర్పించారు. కౌన్సిలర్ చంద్రాన్ని ఓదార్చారు. అంబేద్కర్‌నగర్‌కు చెందిన ఉద్యమకారుడు సాకి గాంధీ తండ్రి ఆశయ్య మృతిచెందగా మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి, గాంధీని ఓదార్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు రాజనర్సు,రాధకిషన్ శర్మ,ధర్మవరం బ్రహ్మం, కరాటే కృష్ణ, కనకయ్య, కూర మాణిక్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

సిపిఐ ఎంఎల్ వరంగల్ జిల్లా నాయకులు కామ్రేడ్ మోడెం మల్లేశం



**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు సెంటర్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, రైతుల నుండి తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి, రైతులు అనేక వ్యయప్రయాసలకు ఓర్చుకొని వరి పంటను పండించి, మార్కెట్‌కు తీసుకువచ్చి నెల రోజులు అవుతుందని సిపిఐ ఎంఎల్ వరంగల్ జిల్లా నాయకులు కామ్రేడ్ మోడెం మల్లేశం అన్నారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్లోని ధాన్యం కొనుగోలు సెంటర్లో అనేక కుంటి సాకులు చెబుతూ రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో సోమవారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ గేట్ వద్ద రైతులతో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి రైతులు ఈ సంవత్సరం సీజన్ ప్రారంభం నుండి అనేక ఇబ్బందులను ఎదుర్కొని పంటను పండించిన ధాన్యాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లోని ప్రభుత్వ కొనుగోలు సెంటర్కు తీసుకు వచ్చి నెలరోజులు అవుతున్నప్పటికి నేటి వరకు ఒక్క రైతు వద్ద నుండి కూడా కొనుగోలు సెంటర్ వారు, వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు చేయలేదన్నారు. దీనికి తోడు దాన్యంలో తాలు దస్టు ఉందంటూ బస్తాకు మూడు కేజీలు అదనముగా కాంట పేట్టుటకు రైతులు అనుమతిస్తేనే మేము ధాన్యం కొనుగోలు చేస్తామని సెంటర్ నిర్వాహకులు చెప్పడం, అంటే ఎంతటి అక్రమాలు జరుగుతున్నాయో అర్థమవుతుందన్నారు. ఇంత బహిరంగంగా జరుగుతున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోకుండా ఉండటం విడ్డూరంగా ఉందన్నారు. వ్యవసాయ మార్కెట్లో గత నెల రోజులుగా రైతులు తమ ధాన్యాన్ని ఆరబోసి నిరంతరం సంచరిస్తున్న పందుల నుండి రక్షణ తీసుకొని శ్రమ పడటం జరుగుతుంది. చివరికి ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకుందామనుకున్న రైతుల ఆశలు అడియాశలవుతున్నాయి. దీనితో ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు తమ ధాన్యాన్ని రైతులు అమ్ముకునే పరిస్థితిని కల్పిస్తున్నారు. కావున ఇప్పటికైనాను అధికారులు స్పందించి ఎలాంటి ఆంక్షలు లేకుండా, కటింగ్స్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. వ్యవసాయ మార్కెట్‌కు వచ్చిన నర్సంపేట తహసిల్దార్‌ను నిలదీశారు. డిమాండ్ చేయటం జరిగినది. స్పందించిన తహసిల్దార్ గారు సెంటర్ నిర్వాహకులను వ్యవసాయ శాఖ అధికారులను పిలిచి మాట్లాడి వెంటనే రైతులకు టోకెన్లు ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎడ్ల ప్రతాపరెడ్డి, వెంకన్న, రమేష్, పూలక్క, పద్మ, అరుణ, విజయ, రాజన్న రవి, రాములు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని బూత్ స్థాయిలో పటిష్టం చేద్దాం



**ప్రజాపక్షం/కొహెడః** బీజేపీని బూత్ స్థాయిలో పటిష్టం చేద్దామని బూత్ కమిటీ అధ్యక్షుడు, మండల బిజెపి బూత్ కమిటీల ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్కిరెడ్డి తిరుమలరెడ్డి అన్నారు.సోమవారం కొహెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయిలో నుండి బిజెపి పార్టీని నిర్మాణం చేపట్టి ప్రజల మధ్యలో పార్టీని నిలిపేలా పనిచేసేందుకు ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.కొహెడ మండలంలోని 27 గ్రామాల్లో 50 పోలింగ్ బూతులలో కమిటీల నిర్మాణం డిసెంబర్ 5వ తేదిలోపుగా పూర్తి చేసేందుకు అన్ని గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి పార్టీ కార్యకర్తల సమక్షంలో బూత్ కమిటీ అధ్యక్షుడు కార్యవర్గం ఎన్నికలు జరిపిస్తామని మండల బిజెపి బూత్ కమిటీల ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్కిరెడ్డి తిరుమలరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి కొహెడ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌ను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ హైదరాబాద్ నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారి ఆదేశానుసారంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డిసెంబర్ 7, 8 తేదీలలో శాంతినికేతన్ హై స్కూల్ (ఓల్డ్ గుడ్ మార్నింగ్ హై స్కూల్ ) భూపాలపల్లి జిల్లా స్థాయి సైన్స్ ఫయిర్ ఇన్స్పైర్ మేళ నిర్వహించబడునని జిల్లా విద్యాశాఖ అధికారి యమ్.రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సైన్స్ ఫయిర్ ఈ క్రింది సబ్ థీమ్ ఆధారంగా నిర్వహించబడుతుందని తెలిపారు. రిసోర్స్ మేనేజ్మెంట్ పై సబ్ థీమ్ ల ఆధారంగా ప్రాజెక్టులను విద్యార్థులతో తయారు చేయించి ప్రదర్శించాలని తెలిపారు. ఈ సైన్స్ ఫయిర్ లో అన్ని యాజమాన్యాలు అయినటువంటి ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలు మోడల్ స్కూల్, మహాత్మ జ్యోతిరావు పూలే, మైనారిటీ, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు పాల్గొనవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. అన్ని రకాల ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలు తమ స్కూల్ నుండి తప్పనిసరిగా కనీసం రెండు ప్రాజెక్టులు ఈ సైన్స్ ఫయిర్ లో పదర్శించాలని, అలాగే జిల్లాలో సెలెక్ట్ కాబడిన 57 ఇన్స్పైర్ ప్రాజెక్టులు ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైన్స్ టీచర్లు, గైడ్ టీచర్లు అధికారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే విజయోత్సవ సభలా?



**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** 25. శాసన సభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండనే విజయోత్సవ సభల పేరిట ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని బారతరాష్ట్రసమితి నాయకులు అరోపించారు. సోమవారం బిఆర్ ఎస్ పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాది ప్రజాప్రభుత్వంఅని చెప్పుకునేడే తప్ప ప్రజలకు చేసింది ఏమిలేదని వారు అరోపించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫి ఇంత వరకు చేయలేదని రైతుబంధుకూడ ఏగవేసిందని అన్నారు. ప్రజా సమస్యలకోసం పోరాడితే ప్రతి పక్షం నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని అరోపించారు.కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఇంక ప్రతి పక్షనేతల మాదిరిగా మాట్లాడుతున్నారని అరోపించారు. తెలంగాణ లో చేసింది ఏమిలేక గొప్పల కోసం మహారాష్ట్రలో ఎన్నికల్లో ప్రచారం చేసినమిమ్ములని అక్కడి ప్రజలు మీ మాయ మాటలు నమ్మి ఎవ్వరు ఓటువేయకుండ తగిన గుణపాఠం చెప్పారని ఎద్దెవాచేశారు. ఇప్పటికైన ప్రజలకు ఇచ్చిన హామీల్లో ముఖ్యమంగా రైతులకు రుణమాఫి,రైతు బంధు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు అన్వర్, అధికారప్రతినిధులు ఐలేని మల్లికార్జున్ రెడ్డి, సుద్దాల చంద్రయ్య, సూరంపెల్లి పర్శరాములు, సంపత్, శ్యాంసుందర్, సునీతలు పాల్గోన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడి సంవత్సరం పూర్తైన సందర్భంగా మండలంలో ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి వినయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామంలో ఏదైన ఒక పనిని కనీసం 50 మంది కూలీలతో ప్రారంభించాలని తెలిపారు. అలాగే ఉపాధి హామీ పతకంలో 100 రోజులు కూలీ పని చేసి మంచి కూలీగా గుర్తింపు పొందిన వ్యక్తిని, హరితహారంలో మొక్కలను సంరక్షించే బాధ్యతలు చేపట్టిన ఒక హరిత సైనికున్ని గుర్తించి గ్రామ పజల సమక్షంలో సన్మానించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల్లో నర్సరీలలో మొక్కలు పెంచేందుకు విత్తనాలను నాటాలని, నర్సరీలో ప్రత్యేకంగా కరివేపాకు, మునగ, ఈత మొక్కలు పెంచేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యాదగిరి, పంచాయతీ అధికారి కాజా మొసినొద్దిన్,డిప్యూటి తహసీల్దార్ రఘువీరారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఈ నెల 27న మధ్యాహ్నం 12 గంటలకు క మిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం వద్ద ఎఐటియుసి ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల సాధనకై నిర్వహించే కార్యక్రమా న్ని జయప్రదం చేయాలని ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి, జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. నరసింహ, కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రా మ రాజేష్ ఖన్నా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్.హెచ్ ఎంలో వివిధ బాగాల్లో 78 క్యాడర్స్‌లో పని చేస్తున్న 17,514 ఉద్యోగులను అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జాతీయ ఆరోగ్య మిష న్ ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల సమస్యల శాశ్వత పరిష్కారం కోసం జరిగే కా ర్యక్రమానికి హాజరు కావాలన్నారు. ప్రతి జిల్లా నుంచి ప్రతి క్యాడర్ నుండి ఒక్కరు చొప్పున 78 క్యాడర్స్ ఉద్యోగులు పాల్గొనాలని, జయప్రదం చేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

# దివ్యాంగుల పాలిట శాపంగా మారిన ఉచిత ఆర్‌టిసి బస్సు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** ఆర్‌టిసిలో ఆడవారి ఉచిత ప్రయాణం అవిటితనంతో బాధపడే వికలాంగుల పాలిట శాపంగా మారిందని, వికలాంగులకు కేటాయించిన సీట్లలోను మహిళలే కూర్చొని ఆధిపత్యం చెలాయిస్తూ తమ ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఆర్‌టిసి బస్టాండ్‌లో చీరెలు కట్టుకొని బ స్సు ఎక్కి ఆధార్ చూపించి దివ్యాంగులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. రాజేష్ మాట్లాడుతూ, ఆర్‌టిసిలో తమకున్న ఒక సీటుతో పాటు అదనంగా మరో రెండు సీట్లు కేటాయించి వికలాంగుల సీట్లలో కూర్చొని ఆధిపత్యం చేసే సకలంగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసిలో ఆడవారి ఉచిత ప్రయాణం వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే గుర్తించి తమకున్న ఒక సీటుతోపాటు అదనంగా మరో రెండు సీట్లు కేటాయించాలని అన్నారు. సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు,తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా డేటా ఎంట్రీ ప్రక్రియ

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** డేటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీడియా కేంద్రం, జి6, జీ5/ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటుచేసిన బచ్చన్నపేట, నర్మెట, దేవరుప్పుల మండలాల సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఆన్ లైన్ కంప్యూటరీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. సర్వర్ పనితీరు గురించి సంబంధిత అదికారులను అడిగి తెలుసుకున్నా రు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.